W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

1-9-2025



09

## భారీ వర్షాలకు పంటల నష్టం

ఖమ్మం జిల్లాలో కురిసిన అతివృష్టి రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగించింది. వరదలతో విస్తారంగా పొలాలు ముంపునకు గురవడంతో సాగుచేసిన పంటలు నాశనమైపోయాయి. అధికారులు ప్రాథమి కంగా చేసిన అంచనాల ప్రకారం జిల్లాలో మొత్తం 3,644 ఎకరాల పంటలు దెబ్బతిన్నాయి. అందులో 2,893 ఎకరాల్లో పంటలు పూర్తిగా వాడిపోయినట్లు నిర్ధారణకు వచ్చింది.



09

## గుండెపోటుతో విషాదం

### వినాయక నిమజ్జనంలో మహిళ మృతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం విషాదంలో మునిగింది. వినాయక నిమజ్జన ఉత్సవాలు ఆనందో త్సాహాల మధ్య కొనసాగు తుండగా, గుండెపోటుతో ఒక మహిళ దురదృష్టవ శాత్తు ప్రాణాలు కోల్పోయింది. మణుగూరు పట్టణా నికి చెందిన రాసనల్ల ప్రభావతి (45) అనే మహిళ భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనంలో పాల్గొంటుండగా అకస్మాత్తుగా గుండె బరువుగా అనిపించి కుప్పకూలింది.



09

## భద్రాచలంలో గోదావరి ఉగ్రరూపం

### రెండో ప్రమాద హెచ్చరిక జారీ

గోదావరి మళ్లీ ఉగ్రరూపం దాల్చింది. ఎగువప్రాంతాల నుంచి నిరంతరాయంగా ప్రవహిస్తున్న వరదనీరు భద్రాచలంలో నీటిమట్టాన్ని వేగంగా పెంచింది. ఆదివారం 48 అడుగుల మార్కును దాటడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. దీంతో భద్రాచల ఏజెన్సీ ప్రజల్లో ఆందోళన వాతావరణం నెలకొంది.



09

# స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

### అసెంబ్లీ సాక్షిగా సర్కారు స్పష్టం.. వ్యూహరచనలో రాజకీయ పార్టీలు

స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికల నగారా మోగించాలని నిర్ణయాని కొచ్చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పటినుంచో వాయిదా పడుతూ వస్తున్నా యి. పాలక వర్గాల గడువు పూర్తయి ఏడాది దాటినా ఇప్పటివరకు గ్రామాల్లో ప్రజాస్వామ్య పాలన పునరుద్ధ రించబడలేదు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీలు, మండలాలు, జెడ్పీ స్థాయిల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. నిధుల కొరత, పాలనలో చిత్తశుద్ధి లోపం, అభివృద్ధి పనుల నిలకడ గ్రామీణ ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తించాయి.

### రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ

రాష్ట్ర రాజకీయ వర్గాలు ఇప్పటికే వ్యూహ రచన మొదలుపెట్టాయి. అధికార కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు జరిపింది. ఆశావహులు తమ బలాన్ని అంచనా వేసుకుంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎడమ పక్షాలు కూడా శక్తిసాధనకు సిద్ధమవుతున్నాయి. ఖమ్మం జిల్లాలో గతంలో పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆధిపత్యం చూపగా, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారనుంది.



## ఆటో కార్మికుల ఆధ్వర్యంలో శ్రమదానం

**జూలూరుపాడు, ఆగస్టు 31, (మహా):** మండల పరిధి కాకర్ల గ్రామానికి చెందిన ఆటో కార్మికుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం నుండి కాకర్ల వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా దట్టమైన చెట్లు పెరిగి రోడ్డును కమ్మియడం వలన వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో పాటు, రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిందని అన్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫండ్స్ లేవంటూ పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు అన్నం పెట్టే ఆటోలకు ప్రమాదాలు జరిగితే జీవించలేమని, మాకు మేమే స్వచ్ఛందంగా శ్రమదానం చేసుకొని మా రహదారిని శుభ్రం చేసుకుంటున్నామని తెలిపారు. గత సంవత్సరం కూడా మా రోడ్డును మేమే శుభ్రం చేసుకున్నామని అన్నారు. ఆటో కార్మికుల స్వచ్ఛంద సేవను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కొండే రమేష్, గున్నం వెంకటేశ్వర్లు, నరసింహారావు, వెంకటప్పయ్య, మురళి, తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమంను ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం, మహా:** నగరం లోని పలు గణేష్ మండపాల వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల ను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు.తొలుత 48వ డివిజన్ పరిధిలోని శ్రీ కాణిపాక విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఆయన అనంతరం 20 వ డివిజన్ పరిదిలో నీ ఎస్.బి. ఐ.టి.కళాశాల రోడ్ లో గల రామచంద్ర నగర్ గణేష్ నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజలలో పాల్గొని అటు తరువాత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ మట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించిన ఆయా కమిటీ ల వారిని అభినందించారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల ఐక్యతా భావం పెంపొందు తుందన్నారు.భవిష్యత్ లోనూ ఇటువంటి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు జస్వంత్ , ఆయా కమిటీ ల బాద్యులు మహంకాళీ మల్లిఖార్జున రావు, కనకం రామకృష్ణ, కేశగాని రవి, గంగవరపు శ్రీనివాస రావు, గుజ్జుల వెంకట రెడ్డి, మహేష్, వెంకటేశ్వర్లు , రాము, అనీల్ ,గాడిపర్తి లక్ష్మినారాయణ, గాడిపర్తి వెంకటరామారావు ,బ్రహ్మ0,పార్థు, రమణ, లింగయ్య, ధనుంజయ్, రామచంద్ర నగర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# మోదీ తల్లి అవమానంపై బీజేపీ ఆగ్రహం

## నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో నిరసన ర్యాలీ

- రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం
- ఖమ్మంలో ఉద్రిక్తత.. బీజేపీ నాయకుల అరెస్టు
- రాహుల్ క్షమాపణ చెప్పాలి.. లేదంటే తీవ్ర ఆందోళనలు
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి హెచ్చరిక

**ఖమ్మం, మహా:** బీహార్ ఎన్నికల ర్యాలీలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఖమ్మం జిల్లాలో బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లి హీరాబా మోదీపై రాహుల్ గాంధీ అవమానకర వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఆదివారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఖమ్మం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి ర్యాలీగా బయలుదేరి మయూరి సెంటర్ వైరా రోడ్డు మీదుగా జడ్పీ సెంటర్ చేరుకున్నారు. నిరసన ర్యాలీలో రాహుల్ గాంధీ తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద జడ్పీ సెంటర్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ దేశానికి అందించిన నాయకత్వం ప్రపంచమంతా ప్రశంసిస్తుంటే, వారి తల్లిని రాహుల్ గాంధీ అవమానించడం క్షమించరాని నేరం అని అన్నారు. రాహుల్ గాంధీ అనే వ్యక్తి బీహార్ ఎన్నికల సభలో, ఇండియా కూటమి అనే అవినీతి కూటమి వేదికపై నిలబడి ప్రధానమంత్రి తల్లిని, వృద్ధురాలైన హీరాబా మోదీ ని, తల్లి అనే పవిత్ర పదాన్ని అవమానించేలా మాట్లాడాడు. ఒక వ్యక్తిని విమర్శించడం రాజకీయాల్లో సాధారణమే. కానీ ఒక తల్లిని అవమానించడం అంటే దేశంలోని ప్రతి



తల్లిని అవమానించడం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం మోదీ కుటుంబంపై దాడి కాదు. ఇది భారతీయ సంస్కృతి, సంప్రదాయం, విలువలపై దాడి అని అన్నారు. ఈరోజు రాహుల్ గాంధీ నోటి నుంచి వచ్చిన ఆ దుర్వాక్యం కేవలం మోదీగారిని బాధ పెట్టలేదు. ఈ దేశంలోని ప్రతి ఒక్క తల్లి గుండెలను గాయపరిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి సంస్కారం లేదు, గౌరవం లేదు, భారతీయ విలువలు తెలియవు. వారికీ తెలిసింది కేవలం కుట్ర రాజకీయాలు, కుటుంబ పరంపరా రాజకీయాలు మాత్రమే. ఇదే కారణంగా ఈ రోజు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మట్టికరిపోతోంది. దేశ ప్రజలు వారిని ఒక్కొక్క రాష్ట్రం నుండి తిరస్కరిస్తున్నారనీ తెలియజేశారు. ఈ రోజు మనం ఖమ్మం వీధుల్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడం వెనుక ఒకే సందేశం ఉంది %-% "భారతీయ సంస్కృతిని అవమానిస్తే మేము ఊరుకోము." బీజేపీ కార్యకర్తలు ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో, ప్రతి నగరంలో అదే మాట చెబుతున్నారన్నారు. నిరసన ర్యాలీతో నగరంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జడ్పీ సెంటర్ వద్ద బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేస్తున్న క్రమంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. బిజెపి నాయకులు రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న సమయంలో పోలీసులు అప్రమత్తమై బీజేపీ నాయకులను బలవంతంగా అరెస్టు చేసి రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే అరెస్టుల అనంతరం కూడా కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ఎదుట నినాదాలు చేస్తూ నిరసన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సన్నే ఉదయ్ ప్రతాప్,గెంటెల విద్యాసాగర్,మందడపు సుబ్బారావు,అల్లిక అంజయ్య,గుత్తా వెంకటేశ్వర్లు,సుదర్శన్ మిశ్రా,దొడ్డ అరుణ,పమ్మి అనిత,అత్తి విజయ రెడ్డి,దార్ల మల్లీశ్వరి,గడీల నరేష్ ,గుత్తా వంశీ,మేకల నాగేందర్ ,నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రేఖా సత్యనారాయణ,వీరవెల్లి రాజేష్, మహేందర్ సింగ్, సుబ్బు భూక్యా వెంకటేష్, శ్రీరామనేని మనీ, తమ్మెర రజినీ రెడ్డి, కన్నెకంటి కృష్ణచారి,రీగన్ ప్రతాప్,రుద్ర గాని మాధవ్ , జ్యోతుల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.





మహా పత్రిక
ANN తెలుగు

# బస్సు ఢీకొని భార్య మృతి

**రక్తస్రావంలో విలవిల్లాడిన భర్త**

**గాయపడిన బాధితుడిని స్వయంగా ఆసుపత్రికి చేర్చిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు**

**ఖమ్మం, మహా:** ఒక క్షణం ఆలస్యం, ఒక వాహన నిర్లక్ష్యం – ఒక చిన్న కుటుంబాన్నే శోకసంద్రంలో ముంచింది. ఆదివారం సాయంత్రం రంగనాథపాలెం మండలం వెంకటాయపాలెం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం భయంకర దృశ్యాలకు వేదిక అయింది. ఏన్కూర్ మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు తన భార్య లక్ష్మితో కలిసి టూవీలర్‌పై స్వగ్రామానికి బయల్దేరారు. అయితే వెనకనుంచి అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో కుటుంబం జీవితాలు క్షణాల్లో మారిపోయాయి. బస్సు టైరుకింద కొట్టుకుపోయిన లక్ష్మి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. రక్తపు మడుగు లో విలవిల్లాడుతూ పడిన వెంకటేశ్వర్లు, కళ్లముందే శ్వాస ఆపేసిన తన భార్యను చూసి వేదనతో కేకలు వేస్తూ కన్నీటి భరితంలో మునిగిపోయారు. ఆ దృశ్యం చూసిన ప్రత్యక్ష సాక్షులు సైతం



క్షణం మాటరాలేక స్తబ్దులయ్యారు. ఇదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఘటనను గమనించారు. ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా వాహనం ఆపి గాయపడిన వెంకటేశ్వర్లను సాంత్వనపరచారు. వెంటనే పోలీసులకు సమాచారమిచ్చి, 108 అంబులెన్స్‌కు కాల్ చేసి, గాయపడిన బాధితుడిని తనే స్వయంగా ఆసుపత్రికి చేర్చారు. రక్తంతో తడిసిన ఆయనకు ప్రథమ చికిత్స అందేలా క్షణక్షణం పర్యవేక్షిస్తూ, ధైర్యం చెప్పడం మానవీయతకు నిదర్శనమైంది. ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని సేకరించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. "ఒకరి నిర్లక్ష్యం వల్ల అమాయక కుటుంబాలు ఎన్ని ప్రాణాలు కోల్పోవాలి?' అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ హామీల అమలు చేయాలి

**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీకి ఉద్యమకారులు లేఖ రాశారు. ఉద్యమకారులు మాట్లాడుతూ – గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల స్థలం, గృహనిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు నగదు, అలాగే పెన్షన్ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ హామీలను ఇప్పటికైనా అమలు చేయాలని కోరుతూ ప్రత్యేకంగా పోస్ట్ కార్డులపై రాసి పోస్టు బాక్స్‌లో వేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కే.వి.కృష్ణారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య, అర్వపల్లి విద్యాసాగర్, పగడాల నరేందర్, బచ్చల పద్మచారి, షేక్ నాగులు మీరా, సయ్యద్ బురాన్, బాలిని భాస్కర్ రెడ్డి, భూక్యా శ్రీనివాస్ నాయక్, బాధావత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్-బీజేపీ ఫాసిస్ట్ దాడులు తీవ్రం: సిపిఐ(ఎంఎల్)

**ఖమ్మం, మహా:** ప్రధాన కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ సమావేశం ఖమ్మంలో జరిగింది.




సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ దేశంలోని లౌకికత, సమాఖ్య స్వరూపాన్ని కూలదోసి "హిందూ రాజ్యం" స్థాపన లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తోందని ఆయన అన్నారు. దక్షిణ భారత రాష్ట్రాలపై ప్రత్యేక దాడులు జరుగుతున్నాయని, గవర్నర్లు, డీలిమిటేషన్, హిందీ భాష విధానం, ఆర్థిక అన్యాయం వంటి చర్యల ద్వారా ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కుతున్నారని ఠాగూర్ ఆరోపించారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శులు పోటు రంగారావు, సుభాష్ దేవ్, సభ్యులు దేవవ్రత శర్మ, కె.జీ. రామచందర్, కె. రమణ, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, ఉమాకాంత్, పూజారి కృష్ణ, భిమల్ పాండే, వి.కృష్ణ, కె. సూర్యం, సి. భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ డిగ్రీకి దరఖాస్తు చేసుకోండి

**ఖమ్మం, మహా:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశానికి సెప్టెంబర్ 12 వరకు గడువు ఉందని మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ శీలం.ఇందిర ఆదివారం తెలిపారు. ఇంటర్, పాలిటెక్నిక్, డిప్లమా, ఐటీఐ పాస్ అయి న వారు సంబంధిత సర్టిఫికెట్లతో మీసేవలో లేదా టీఎస్ ఆన్లైన్లో దర ఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదనపు సమా చారం కోసం 9553359879, 9666366833 నంబర్లను సంప్రదించాలని కోరారు.



# ఇందిరమ్మ ఇళ్లను శర వేగంగా పూర్తి చేసుకోవాలి

**నేలకొండపల్లి, ఆగస్టు 31 మహా:** ఇందిరమ్మ ఇళ్ల ను శర వేగంగా పూర్తి చేసుకోవాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సూచించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తో కలిసి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల ను పరిశీలించారు. లబ్ధిదారులను కలిసి ముచ్చటించారు. ఇంటి మంజూరు పట్ల తమ అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు... గత పదేళ్లలో ఒక్క ఇంటిని కూడ నిర్మించలేని బీఆర్ఎస్ అసమర్థత పేదోడి కి ఇందిరమ్మ ఇళ్ల ను ఇవ్వటమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పేదోడి సొంతింటి కలను నేరవేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం బీసీ బిల్లు పెడతామని చెప్పారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా బీసీ బిల్లు తీసుకొచ్చినప్పటికీ బీజేపీ సహకరించట లేదని అన్నారు. గతంలో ఉన్న కొన్ని చట్టాలను సవరణ చేసి బీసీలకు 42 శాతం బీసీ బిల్లు ను అసెంబ్లీ లో ఆమోదించటం హర్షణీయం అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. బొందయ్య, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, యడవల్లి నాగరాజు, కడియాల నరేష్, అనంతు నాగేంద్రబాబు, రాయపూడి రోహిత్, జెర్రిపోతుల సత్యనారాయణ, బోయిన నాగమణి, గోపి పాల్గొన్నారు.



# వాడవాడనా అన్నదానాలు..

**నేలకొండపల్లి, ఆగస్టు 31 మహా :** మండలం లోని వివిధ గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఆదివారం నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో వినాయక మండపాల వద్ద కమిటీ ప్రతినిధులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నేలకొండపల్లి లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్, బోయిన వేణు తదితరులు మండపంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంజని, . రోహిత్, సాయినవీన్, బాబి, సత్యనారాయణ, గొలుసు పవన్, విశాల్, మనోజ్, తాతా అఖిల్ తదితరులు పాల్గొన్నారు. సింగారెడ్డిపాలెం లో వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# బిఆర్ఎస్ మండల కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా చాపలమడుగు రామ్మూర్తి

**జూలూరుపాడు, ఆగస్టు 31, (మహా):** బిఆర్ఎస్ ఖమ్మం అధ్యక్షుడు తాత మధు, కొత్తగూడెం అధ్యక్షుడు రేగ కాంతారావు ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జూలూరుపాడు మండల నూతన కమిటీని ఆ పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పార్టీ నూతన అధ్యక్షుడిగా చేపలమడుగు రామ్మూర్తి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానాలలో పార్టీ అభ్యర్థులను బరిలో నిలిపి, కాంగ్రెస్ పార్టీ 420 హామీలను విస్తృతంగా ప్రచారం చేసి, బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. నాపై నమ్మకం ఉంచి నాకు మండల బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రామ్మూర్తి ఎన్నికపై పలువురు పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ, శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, బిఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధికార ప్రతినిధి, వైరా నియోజకవర్గ నాయకులు లాకావత్ గిరిబాబు తోపాటు, పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.





## గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు... అన్నదానాల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి



**ఖమ్మం , మహా:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ అలముకుంది. గణనాథుని నామస్మరణతో వీధులు మార్మోగి, మండపాల వద్ద భక్తుల సందోహం ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి నేలకొండపల్లి మండల కేంద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సాయి ప్రభాత్ నగర్%-%1, సాయి ప్రభాత్ నగర్-2, కే బీ ఆర్ నగర్, పెద్ద తండా, సింహాద్రి నగర్, ఆర్ ఎస్ నగర్, సత్యనారాయణపురం, రాజీవ్ గృహకల్ప, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. అదేవిధంగా ఖమ్మం నగరంలోని బస్ డిపో రోడ్ ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

## నిమజ్జన ఊరేగింపుకి డీజేకి అనుమతులు లేవు



**ముదిగొండ ఆగస్టు 31 మహా:** మండలపరిధిలోని వివిధ గ్రామాలలో వినాయకుని విగ్రహాల ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని సీఐ వడ్డేపల్లి మురళి నిర్వాహకులకు సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వినాయక నిమజ్జనానికి డిజే అనుమతులు లేవని,ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఎవరైనా నిమజ్జనంలో డీజేను పెడితే చట్టం పరమైన చర్యలు తప్పవని మండల సీఐ వడ్డేపల్లి మురళీ పేర్కొన్నారు.వినాయకుని నిమజ్జన ఊరేగింపులో రాజకీయాలకు సంబంధించిన పాటలుగాని,భారీ సౌండ్ బాక్సులతో ప్రజలకు ఇబ్బంది కలిగించిన, గొడవలు పెట్టుకున్న ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు.నిమజ్జానికి కేటాయించిన సమయంలోనే, మాత్రమే గణేష్ ఊరేగింపును ముగించుకొని నిమజ్జాన్ని శాంతియుతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు.అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన,బైకులతో రేస్లు చేసిన, డీజేలను ఉపయోగించిన వెంటనే,ఆవాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని సీఐ మురళి చెప్పారు.ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం ఊరేగింపు కొనసాగాలని,మండలంలోని అన్ని గ్రామాల్లో పోలీస్ శాఖ పర్యవేక్షణ ఉందని,ప్రతి ఒక్కరు నిదానంగా నిమజ్జనం చేసేందుకు సహకరించాలని సిఐ మురళీ కొరారు.

## 40 బీఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ లోకి చేరిక

**నేలకొండపల్లి, ఆగస్టు 31 మహా:** మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో ఆదివారం రాజకీయ వాతావరణం మారింది. గ్రామానికి చెందిన 40 బీఆర్ఎస్ కుటుంబాలు ఆ పార్టీకి వీడ్కోలు పలికి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ చేరికలు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో, గ్రామ కాంగ్రెస్ నాయకుడు ఎర్రబోయిన నర్సయ్య ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... మంత్రి పొంగులేటి ప్రజల కోసం రాత్రింబగళ్లు కష్టపడుతున్నారని తెలిపారు. పేదల కష్టాలు తీర్చడంలో, రైతుల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గానికి ఆయన చేస్తున్న అభివృద్ధి, సేవలే ఈ రోజు గ్రామ ప్రజలను కాంగ్రెస్ వైపు నడిపించాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్లో చేరిన ప్రతి కుటుంబానికి పూర్తి గౌరవం, తగిన ప్రాధాన్యం లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జర్రిపోతుల అంజలి, కడియాల నరేష్,నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, నంబూరి రామారావు, పూర్ణ, వజ్జా శ్రీను, రమేష్, వీరయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



# పామాయిల్ రైతులు జీ హ్యాపీ..!

## రికార్డు స్థాయిలో పామాయిల్ గెలలు దిగుబడి

### 47 వేల టన్నుల గెలల రికార్డు చేరిక... మరింతగా పెరగనున్న ధరలు



**ఖమ్మం, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. పామాయిల్ సాగులో విశేష వృద్ధి, తోటల్లో సమృద్ధిగా పండిన గెలలు, పరిశ్రమలకు నిరంతర సరఫరా %-% ఇవన్నీ కలసి ఈ ఆగస్ట్ నెలలో ఎన్నడూ లేని రికార్డును సృష్టించాయి. రాష్ట్రంలోని 8 జిల్లాల్లో పామాయిల్ సాగు విస్తరణతో, ముదురు తోటలు%-%లేత తోటలన్నింటి నుండి గెలలు విరివిగా లభించాయి. ఫలితంగా ఆగస్ట్లో పరిశ్రమలకు చేరిన గెలల పరిమాణం కొత్త చరిత్ర రాసింది. అశ్వారావుపేట, అప్పారావుపేట పరిశ్రమల మేనేజర్లు నాగబాబు, కళ్యాణ్ గౌడ్ లు వెల్లడించిన గణాంకాల ప్రకారం, కేవలం ఆగస్ట్ నెలలోనే రెండు పరిశ్రమల పరిధిలో 47,632.235 మెట్రిక్ టన్నుల గెలలు చేరాయి. ఇది గత జులైలో వచ్చిన 38,341.100 మెట్రిక్ టన్నుల కంటే 9,291.135 మెట్రిక్ టన్నులు ఎక్కువ.

### గత రికార్డులను చెరిపేసిన కొత్త గణాంకాలు...

2024 ఆగస్ట్లో పరిశ్రమలకు చేరిన గెలలు కేవలం 35,810 మెట్రిక్ టన్నులు మాత్రమే. కానీ 2025 ఆగస్ట్లో అది దాదాపు 12 వేల మెట్రిక్ టన్నులు అధికం. ఈ పెరుగుదల వల్ల ప్రస్తుత ఆయిల్ ఇయర్ (నవంబర్ నుండి అక్టోబర్ వరకు) లో ఆగస్ట్ నెల చరిత్రలోనే అత్యధిక గెలల దిగుబడిగా నిలిచింది.

### గెలల ప్రవాహం ధరల పెరుగుదల...

గెలలు పెరగడంతో ముడి నూనె ఉత్పత్తి పెరిగే అవకాశం ఉంది. అయితే సరఫరా అధికమైనా, గ్లోబల్ మార్కెట్ ప్రభావంతో ధరలు పడిపోకుండా పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. జులైలో టన్నుకు ?18,052 ధర చెల్లించగా, ఆగస్ట్లో అది మరింత పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. దీని వలన రైతులకు అదనపు ఆదాయం లభించనుంది.

### పామాయిల్ సాగు - రాష్ట్రానికి బంగారు బాట

పామాయిల్ సాగు విస్తరించిన 8 జిల్లాలు -ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం - ప్రస్తుతం గెలల ప్రధాన కేంద్రంగా మారాయి. ముదురు తోటలు గెలలు విరివిగా ఇస్తే, లేత తోటలు కూడా గణనీయంగా దిగుబడిని అందిస్తున్నాయి. ఈ సమన్వయం వల్ల పరిశ్రమలకు నిరంతర ముడి సరఫరా కొనసాగుతోంది. ఒకవైపు రైతుల ఆదాయం పెరగగా, మరోవైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గెలలు బలాన్నిస్తున్నాయి.

### రాబోయే నెలలపై ఆశలు...

ఈ ఆగస్ట్ రికార్డు రాబోయే నెలలకు మరింత ఉత్సాహం నింపిందని వ్యవసాయ నిపుణులు అంటున్నారు. నవంబర్ నుంచి అక్టోబర్ వరకు లెక్కించే ఆయిల్ ఇయర్లో ఈసారి అత్యధిక ఉత్పత్తి సాధ్యమవుతుందని వారు అంచనా వేస్తున్నారు. గ్లోబల్ మార్కెట్ డిమాండ్, దిగుమతుల పరిస్థితి, దేశీయ వినియోగం అన్ని కలిపి ఈ గెలల వర్షం రైతులకు “బంగారు పంట”గా మారే అవకాశముంది.

# ఎంపీటీసీ, జడ్పీటీసీ ఆశావాహుల సందడి!

**నేలకొండపల్లి, ఆగస్టు 31 మహా:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఆశావహులు గ్రామాల్లో పోటా పోటీ కార్యక్రమాలతో సందడి చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పదవులను ఆశించిన నేతలంతా ప్రజల్లో పరపతి పెంచుకోవడం కోసం పోటీ పడుతున్నారు. అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు ప్రతి మండలం నుంచి జడ్పిటిసిలుగా నలుగురు పోటికి సిద్ధమవుతున్నారు. ప్రతిపక్ష పార్టీ నుంచి ఏ మాత్రం తగ్గకుండా అధికార పార్టీ నాయకులతో పోటీ పడుతున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు రానున్న ఎంపిటిసి, జడ్పిటిసిల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోటాపోటీగా పరామర్శలు ఆర్థిక సహాయాలు చేస్తూ ఓటర్లతో కలిగోలుపుగా తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలో తమకున్న ఓటు బ్యాంకు తగ్గకుండా చూడటానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నప్పటి ఇందిరమ్మ ఇళ్లు గ్రామాల్లో అగ్గిని రాజేశాయి. గ్రామాల్లో అసలైన లబ్దిదారులకు ఇవ్వకుండా అనర్హులైన వారి కేటాయించడంతో గ్రామాల్లో 20 శాతం ఓటు బ్యాంకు తగ్గుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ




కార్యక్రమాలతో ముందుకు సాగుతూ కార్యకర్తలతో ప్రతి గ్రామంలో పరిచయం ఉన్న నేతలను బరిలో దింపి తమ పంతం నెగ్గించుకునేందుకు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ బడా లీడర్లు పోటీ పడుతున్నారు. పలు పార్టీల నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల వేళ ప్రజలకు చేరువయ్యేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రతి గ్రామంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శిస్తు , ఆర్థిక సహాయాలు చేస్తూ పోటీపడుతున్నారు. గడప తొక్కిన ఇరు పార్టీల నాయకులను ఓటర్లు గౌరవంగా చూస్తూ ఫోటోలు దిగుతున్నారు. పరామర్శలు ఆర్థిక సహాయం చేసిన పొటోలు వాట్సాప్ గ్రూప్ లో పోటా పోటి గా షేర్ చేస్తున్నారు.. కానీ ఎన్నికల వేళ ఏ పార్టీని ఆదరిస్తారో వేచి చూడాల్సిందేనని పలువురు అనుకుంటున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో ప్రజల్లోకి కాంగ్రెస్ లీడర్లు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు కేటాయించారు. నియోజకవర్గాలకు లబ్దిదారులకు సరిపడా ఇళ్ళు రాకపోవడంతో గ్రామానికి మొదటి విడతలో 30 ఇల్లు కేటాయించారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు అసలైన లబ్దిదారులకు కాకుండా అనర్హులకు కేటాయించారనే ఆరోపణలు బలంగా వినిపించాయి. దీంతో ఇందిరమ్మ ఇళ్లు వచ్చిన వాళ్ళు సంతృప్తి తో ఉంటే ఇళ్ళు రాని లబ్దిదారులు అసంతృప్తి తో కాంగ్రెస్ పార్టీ పై గుర్రుగా ఉన్నారు.ఈ నేపథ్యంలో నే గతంలో వచ్చిన ఓట్లతో పోల్చుకుంటే కాంగ్రెస్ పార్టీ కి ఓటు బ్యాంకు తగ్గుతుందని పలువురు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అసంతృప్తి నేతలను దగ్గర చేసుకోని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక ఓటు బ్యాంకును బిఆర్ఎస్ వైపు తిప్పుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

## రిజర్వేషన్ల కోసం నేతల ఎదురుచూపులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ లు కీలకం కానున్నాయి. దీంతో గ్రామాల్లో పరపతి కోసం ఆరాటపడుతున్న నేతలంతా రిజర్వేషన్ ల కోసం ఎదురుచూస్తున్నారు. బిసిలకు రిజర్వేషన్ 42 % కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో గత కొన్ని సంవత్సరాలుగా పదవి కోసం ఆశతో ఎదురు చూస్తున్న నేతలంగా గ్రామాల్లో తమ పలుకుబడితో ఓటు బ్యాంకు ను పెంచుకుంటున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో యువకుల ఆకట్టుకునేందుకు చందాలతో, పాటు డీజే బాక్సులు అందజేస్తున్నారు.దీంతో యువకులు స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బరిలో ఉండే ఇరు పార్టీల నేతలను కలిసి లబ్ది పొందుతున్నారు. ఏదేమైనప్పటికి రానున్న ఎన్నికల్లో రిజర్వేషన్ లు కీలకం కానున్నాయి.

# సిఎం సహాయనిధికి బాలకృష్ణ యాభై లక్షలు ప్రకటించడం పట్ల హర్షం

**ఇల్లెందు, మహా:** తెలుగుదేశం పార్టీ హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు, బసవతారక హాస్పిటల్ చైర్మన్, నందమూరి బాలకృష్ణ ఇటీవల తెలంగాణ వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు ముఖ్యంగా కామారెడ్డి లో వర్షానికి నిరాశ్రయులైన కోసం తనవంతు సహాయం గా 50 లక్షల రూపాయలను తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి ప్రకటించడం జరిగింది అని తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ తెలిపారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ తెలంగాణ ప్రజల పట్ల ఎంత జాలితో తన ఉదారతాను చాటుకున్నారని ఇలాంటి




విపత్కర పరిస్థితి ఏర్పడినప్పుడల్లా తెలుగు ఇండస్ట్రీ ముందుకు వస్తుంది అందులో ముఖ్యంగా నందమూరి బాలకృష్ణ ముందు ఉంటరు అని మరో మారు రుజువు చేశారని అన్నారు. ఆనాడు దివిసిమ ఉప్పెన వచ్చిన పుడు అన్న నందమూరి తారక రామారావు ఏఎన్ఆర్ తో కలిసి దివిసీమ బాధితులకు అండగా జోల పట్టి రోడ్డుపై వచ్చారనీ నేడు నందమూరి తారక రామారావు వారసత్వం కొనసాగిస్తూ రాజకీయాల్లో, హాస్పిటల్స్ బాధ్యతల లో, సినిమాల్లో తనదైన ముద్ర వేసుకున్న నందమూరి బాలకృష్ణ తెలంగాణ ప్రజల పట్ల తన ఉదారాతను చాట్టుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు బాలకృష్ణ ముఖ్యమంత్రి సహాయ నిదికి 50 లక్షలు ప్రకటించడం, సినీ రంగంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం పట్ల టిడిపి నేతలు హర్షాని వ్యక్తం చేశారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతి పూజ

**ఖమ్మం, మహా:** ఖమ్మం పట్టణంలోని బ్యాంకు కాలనీ నందు 55వ డివిజన్ కార్పొరేటర్ మోతరపు శ్రావణి సుధాకర్ ఆధ్వర్యంలోని సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక



మండపం వద్ద ఆదివారం 'స్మార్ట్ కిడ్జ్ పాఠశాల' ఆధ్వర్యంలో "సరస్వతి పూజ" కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించటం జరిగింది. ఈ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్మార్ట్ కిడ్జ్ కరెస్పాండంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పాల్గొన్నారు. 200 చిన్నారులకి సరస్వతి పూజ సామగ్రి,పుస్తకాలు,పెన్నులు,సరస్వతి దేవి ప్రతిమ అందించారు. చిన్నారులందరికీ సరస్వతి దేవి అనుగ్రహం ఉండాలని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో మోతరపు సుధాకర్,భాస్కర్ రావు,వేగినాటి మధు,నవీన్,ప్రసాద్,నరేష్ తదితర ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పూజలో పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం కొత్తగూడెం ఆర్డీవో భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో ప్రజావాణి

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 31 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల సౌకర్యార్థం కొత్తగూడెం ఆర్డీవో, భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్



జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు. జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. జిల్లా ప్రజలందరూ తమ నియోజకవర్గ పరిధి ప్రకారం సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించి, భూసమస్యల పరిష్కారానికి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అధిక వర్షపాతం ఉన్నందున ప్రజల సౌకర్యార్థం ఈ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఉద్యోగవిరమణ చేస్తున్న ఉద్యోగికి సన్మానం

**ఇల్లెందు, మహా:** ఇల్లందు ఏరియా లోని సెక్యూరిటీ డిపార్టుమెంటు నందు విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన కాలసాని వెంకట రామకృష్ణ, డిప్యూటి సూపర్డెంట్, ని డి.జి.యం.(పర్సనల్)



అజ్మీర తుకారాం ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వారు సింగరేణి సంస్థ నందు అంకితభావంతో, అకుంఠిత దీక్షతో వృత్తినే దైవంగా భావించి, నీతి నిజాయితీలతో, వివిధ మైన్స్ డిపార్ట్మెంట్లో పనిచేసి సహోద్యోగుల మరియు అధికారుల మనల్ని పొంది, ఈరోజు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా వారి శేష జీవితం, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విరజిల్లాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఇతర డిపార్ట్మెంట్ క్లార్క్స్ ఉద్యోగులకు వారు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజేశం, ఫిట్ కార్యదర్శిలు యల్.ఇర్య, దాట్ల వెంకటేశ్వర్లు, ఇతర క్లార్క్స్ ఉద్యోగులు పాల్గొనారు

# రాహుల్ గాంధీకి మద్దతుగా మహిళా కాంగ్రెస్ ఆందోళన



**ఇల్లెందు, మహా:** తెలంగాణ మహిళా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నడుస్తున్న వోటు చోర్ గద్దీ చోడ్ అనే నినాదం తో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కమిటీ నిర్వహించబోయే ధర్నా కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలను పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్ట్ చేసినప్పటికీ, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆధ్వర్యంలో గాంధీభ వన్‌లో మధ్యాహ్నం 12 గంటలకు ధర్నా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడానికి సహకరించిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లకు, రాష్ట్ర ఆఫీస్ బేరర్లకు మహిళా కాంగ్రెస్ నాయకులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా ఆదేశాలు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ అనుమతితో, గాంధీభవన్‌లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఇల్లెందు పట్టణానానికి చెందిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



**ఇల్లెందు, మహా:** తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ అండ్ మున్సిపల్ వర్కర్ యూనియన్(ఐ ఎఫ్ టి యు)ఇల్లందు మండల కమిటీ సమావేశం ఆదివారం ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో మండల నాయకురాలు ఈసం అరుణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలోఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కుసారంగపాణి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుతొగరసామెల్,డి.ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 7న హైదరాబాద్లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. పంచాయతీ కార్మికులు గ్రామాలను శుభ్రపరుస్తూ గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని అన్నారు.

# పీడితుల పక్షాన నిలబడేది కమ్యూనిస్టులే



**కారేపల్లి, మహా :** ప్రపంచ వ్యాప్తంగా పీడితుల పక్షం వహిస్తూ వారి పక్షాన నిఖార్సుగా నిలబడేది కమ్యూనిస్టులే అని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాలో ఇటీవల మృతి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు గుగులోత్ మంగు సంస్మరణ సభ సీపీఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో దండి రమేష్ మాట్లాడుతూ ప్రజాసమస్యలే ఏజెండాగా కమ్యూనిస్టులు నిరంతరం పోరాటాలు చేసిన ఫలితంగానే పాలకులు పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పాలకులు ఇచ్చిన హామీలు అమలయ్యేంతవరకు ప్రభుత్వాలపై పోరాటాలతో ఒత్తిడి తెస్తామన్నారు. గుగులోత్ మంగు నిబద్ధత గల కార్యకర్త అని కొనియాడారు. సంస్కరణ సభలో సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతాదేవి, రావి శివరామకఅష్ణ, శంకర్, బంధం నాగయ్య, ఉంగరాల సుధాకర్, గుగులోతు రామ్ చందర్, బస శ్రీనివాసరావు, నాయకులు పాటి అనంతరాములు, రాయల రామారావు, పోతనబోయిన రవి, సహదేవ్, అమఅ, బావుసింగ్, కౌలియా, హరి సింగ్, రవి, మంగు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 70 ఏళ్ల కల సాకారం!

## సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి 15 కోట్ల రోడ్లు

## పంట పొలాలకు బీటీ రోడ్లు రైతుల హర్షం



**ఖమ్మం, మహా:** సత్తుపల్లి నియోజకవర్గ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు ఇది. దశాబ్దాలుగా రవాణా ఇబ్బందులతో సతమతమవుతున్న పేరువంచ, నారాయణపురం, కుప్పెనకుంట్ల, కోర్లగూడెం, రామకృష్ణపురం గ్రామాల ప్రజలకు నేడు ఆశాకిరణం ప్రత్యక్షమైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ. 15 కోట్ల నిధులతో బీటీ రోడ్లను మంజూరు చేయడం ఈ ప్రాంత ప్రజలకు ఒక పండుగ వాతావరణాన్ని కలిగించింది. ముఖ్యంగా రైతులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కల నెరవేరింది. సుమారు 3,000 ఎకరాల పంట పొలాలకు నేరుగా బీటీ దారి కలగడం వల్ల పంట రవాణా సులభమవుతుందనే ఆనందంలో రైతులు మునిగిపోయారు. సత్తుపల్లి నియోజకవర్గం ఎప్పటినుంచో రోడ్ల కొరతతో ఇబ్బంది పడుతోంది. వర్షాకాలం వచ్చిందంటే రోడ్లు బురదమయమై రవాణా స్తంభించేది. పంటను మార్కెట్‌కి తరలించడం రైతుల కోసం తలనొప్పిగా మారేది. ఇప్పుడేమో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయం గ్రామీణ ప్రాంతాలకు ఊపిరి పోసింది.

### ఏ రోడ్డుకు ఎంత నిధులు?

పేరువంచ - కుప్పెనకుంట్ల రహదారి - రూ.7 కోట్లు.
కొత్త నారాయణపురం - ఎన్ఎస్పీ కెనాల్ లిఫ్ట్ రహదారి - రూ.2 కోట్లు.
నారాయణపురం - పేరువంచ గ్రామ రహదారి - రూ.2 కోట్లు.
నారాయణపురం - కోర్లగూడెం ఆర్ అండ్ బి రోడ్ ద్వారా రామకృష్ణపురం - రూ.4 కోట్లు.
ఈ రహదారులు నిర్మాణం పూర్తయ్యాక పంటలు మార్కెట్‌కి సులభంగా చేరతాయి. విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు ప్రయాణం చేయడంలో ఇక కష్టాలు ఎదుర్కోవలసిన అవసరం ఉండదు.

### ప్రజల సంతోషం.. కృతజ్ఞతలు

గ్రామాల పెద్దలు మాట్లాడుతూ "70 ఏళ్లుగా ఈ రోడ్ల కోసం ఎదురుచూశాం. ప్రతి వర్షాకాలం రాకముందే మా మనసులో భయం వుండేది. నేడు ఆ భయం తొలగిపోయింది. ఇది నిజంగా చారిత్రాత్మక రోజు" అని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలు ఈ సందర్భంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే రాగమయి దయానంద్, రెవిన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు దయానంద్ విజయ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

### సత్తుపల్లి అభివృద్ధికి కొత్త అధ్యాయం

ఇప్పటి వరకు రోడ్ల లేమి వల్ల వెనుకబడిన ఈ ప్రాంతం, రాబోయే కాలంలో కొత్త అభివృద్ధి దిశగా అడుగులు వేయనుంది. పంట రవాణా సులభతరం కావడంతో రైతుల ఆదాయం పెరుగుతుంది. రోడ్ల ద్వారా గ్రామీణ ప్రాంతాల ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోసి, సామాజిక-విద్యా రంగాల అభివృద్ధికి కూడా మార్గం సుగమం అవుతుంది.

# పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి



**కారేపల్లి, మహా :** పల్లెలో పారిశుధ్యం పనులతో ప్రజలను రోగాల బారి నుండి కాపాడుతున్న పంచాయతీ కార్మికులతో ప్రభుత్వాలు వెట్టిచారికి చేయించుకుంటున్నాయని వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు కొండబోయిన నాగేశ్వర రావు విమర్శించారు. ఆదివారం కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్‌లో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) కారేపల్లి మండల మహాసభ జరిగింది. ఈసభలో కొండబోయిన నాగేశ్వరరా వు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకవచ్చి మల్టీపర్పస్ విధానం కార్మికులను కాలరాసేదిగా ఉందన్నారు. నెలవారి వేతనాలు లేక కార్మికుల కుటుంబాలు అవస్థల పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు నిధులు లేక పారిశుధ్య పనులు, మరమ్మత్తులు చేయలేక పంచాయతీ ప్రజల ఈసడిరపులకు గురవుతున్నా రన్నారు. అధ్యక్షకార్యదర్శులు ఎస్కె.హుస్సెన్, శాతురాజుపల్లి నాగేశ్వరరావు తో పాటు మరో 19 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# గిరిజన హక్కులపై తుది తీర్పు ఏదీ?

## హక్కుల కోసం భద్రాచలం ఎమ్మెల్యే వాదన

**బీసీనా? ఎస్టీనా? కీలక మలుపులో పాత వివాదం.. సెప్టెంబర్ 9న వెలువడే తీర్పుపై రాష్ట్రం కళ్లన్నీ**

**ఖమ్మం, మహా:** తెలంగాణ సామాజిక వాతావరణాన్ని కుదిపేస్తున్న ఒక కీలక అంశం మళ్లీ దేశ అత్యున్నత న్యాయస్థానంలో చర్చకు వచ్చింది. లంబాడి, బంజారా, సుగాలి వర్గాలను ఎస్టీ జాబితాలో చేర్చడమే సరైనదా లేక ఇది రాజ్యాంగానికి విరుద్ధమా అన్న ప్రశ్న మళ్లీ దృశ్యమంతరంగంలో నిలిచింది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాపూరావుతో పాటు పలు గిరిజన నాయకులు చేసిన వాదనలు ఒక పెద్ద సామాజిక%-%రాజకీయ అలజడికి దారితీశాయి. ఈ కేసులో సుప్రీం కోర్టు కేంద్రంతో పాటు తెలంగాణ ప్రభుత్వానికీ నోటీసులు జారీ చేసి, పూర్తి నివేదికలు సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది. ఆ రోజు వెలువడే తీర్పు రాష్ట్ర రాజకీయ, సామాజిక సమీకరణాలను మార్చే శక్తి కలిగి ఉందని చెప్పడానికి అతిశయోక్తి అవసరం లేదు. 1976లో అమలులోకి వచ్చిన ఎస్సీ-ఎస్టీ ఆర్డర్ సవరణ చట్టం ప్రకారం లంబాడా, బంజారా, సుగాలి వర్గాలను ఎస్టీ జాబితాలో చేర్చడంపై అప్పటి నుంచే పలు వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతూనే ఉంది. పిటిషనర్ల వాదన ప్రకారం ఆ చేర్పు రాజ్యాంగంలోని ఆర్టికల్ 342కు విరుద్ధమని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 342 ప్రకారం గిరిజన జాబితాలో ఏ వర్గాలను చేర్చాలన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాల్సిన అంశం. కానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రక్రియ సక్రమంగా జరగలేదని, అందువల్ల ఇది చట్టపరమైన లోపం అని న్యాయవాది అల్లంకి రమేశ్ వాదించారు. పిటిషనర్లు మరో ముఖ్యాంశాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమయ్యే సమయంలో లంబాడా, సుగాలీలకు ఎస్టీ హోదా లేదు. వారు బీసీ జాబితాలో



ఉండేవారు. మద్రాసు రాష్ట్రంలో మాత్రం ఈ వర్గాలకు ఎస్టీ గుర్తింపు ఇచ్చారు. కానీ తెలంగాణ ప్రాంతంలో ఉన్న గిరిజన హక్కులను కాపాడేందుకు వారిని ఎస్టీగా గుర్తించలేదని చరిత్ర చెబుతోంది. అనంతరం రాజకీయ కారణాలు, ఒత్తిళ్లతో రాష్ట్ర ప్రభుత్వం వారిని ఎస్టీ జాబితాలో చేర్చిందని ఆరోపించారు.

### గిరిజన వర్గాల వాదన...

నిజమైన గిరిజనులు తమ హక్కులను కోల్పోతున్నారనే వాదన సుదీర్ఘకాలంగా వినిపిస్తోంది. అడవుల్లో నివసిస్తూ, సహజ వనరులపై ఆధారపడి జీవించే గిరిజన వర్గాలు విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాల లబ్ధి పొందడంలో వెనుకబడిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన లంబాడా, సుగాలి వర్గాలు ఎస్టీ హోదా కొనసాగించడం వల్ల మా హక్కులు హరించబడ్డాయి" అని వారు పేర్కొంటున్నారు. ఈ వాదన క్రమంగా ఒక పెద్ద సామాజిక న్యాయ యుద్ధరూపం దాల్చింది.

### రాజకీయ ప్రభావం...

**ఈ కేసు రాజకీయపరంగా కూడా విపరీతమైన ప్రాధాన్యం సంతరించుకుంది. తెలంగాణలో గిరిజన వర్గాలు ఓటు బ్యాంక్ పరంగా ముఖ్యమైన శక్తి. లంబాడాలు, బంజారాలు, సుగాలీల జనాభా కూడా విస్తారమే. ఈ తీర్పు రాబోయే ఎన్నికల సమీకరణాలపై ప్రత్యక్ష ప్రభావం చూపనుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఒకవైపు అసలైన గిరిజనులు తమ హక్కుల రక్షణ కోసం పోరాడుతుండగా, మరోవైపు లంబాడా, బంజారా, సుగాలీలు తమకు దశాబ్దాలుగా ఉన్న హోదాను కాపాడుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు ఏ దిశగా వెళ్తుందన్నది రాష్ట్ర రాజకీయ నాయకత్వానికి మధుర-కఠిన పరీక్ష కానుంది.**

### న్యాయపర దృష్టికోణం

**జస్టిస్ జె.కె. మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ కేసును విచారించింది. పిటిషనర్ల వాదనలు విన్న అనంతరం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలను సమగ్ర నివేదికలు సమర్పించమని ఆదేశించింది. ఈ ప్రక్రియలో చరిత్ర, చట్టం, సామాజిక వాస్తవాలు అన్నీ పరిగణనలోకి రానున్నాయి. తుది తీర్పు వెలువడితే అది కేవలం లంబాడా, సుగాలి వర్గాలకే కాకుండా, మొత్తం గిరిజన విధానానికి ఒక మార్గదర్శకంగా నిలవనుంది.**

### సమాజంలో ఉద్రిక్తత...

**ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంఘాలు, బంజారా%-%లంబాడా సంఘాలు పరస్పరం సమావేశాలు జరుపుకుంటున్నాయి. ఒక వర్గం "మాకు అన్యాయం జరుగుతోంది" అని ఆవేదన వ్యక్తం చేస్తే, మరో వర్గం "మా హక్కులను దూరం చేయాలనే కుట్ర జరుగుతోంది" అని ప్రతివాదిస్తోంది. ఈ వివాదం మరింత ముదిరితే సామాజిక ఐక్యతకే విఘాతం కలిగే అవకాశం ఉందని పండితులు హెచ్చరిస్తున్నారు. సెప్టెంబర్ 9న జరగబోయే సుప్రీంకోర్టు తదుపరి విచారణపై తెలంగాణ ప్రజలంతా ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. నిజమైన గిరిజన హక్కులు కాపాడబడతాయా? లేక ఇప్పటికే ఎస్టీ హోదా పొందిన లంబాడాలు, సుగాలీలకు అదే కొనసాగుతుందా? అన్న ప్రశ్నలకు సమాధానం రానుంది. ఒకే తీర్పు రాష్ట్ర సామాజిక నిర్మాణాన్ని, రాజకీయ సమీకరణాలను కొత్త మార్గంలో నడిపించే అవకాశం ఉంది.**

## ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనుకోవడం సరైనది కాదు



**ఖమ్మం, మహా:** ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని కోవడం సరైనది కాదని సేవాలాల్ సేన జాతీయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ కిషన్ నాయక్ తెలిపారు, ఆదివారం ఖమ్మంలో ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.రాష్ట్రంలో గిరిజన లంబాడీలు, ఆదివాసి బిడ్డలు కలిసి సంతోషంగా జీవిస్తున్న సందర్భంలో రాజకీయ లబ్ధి కోసం రెండు వర్గాల మధ్య విభేదాలు సృష్టించడం అనవసరం. ఎస్టీ జాబితాలో లంబాడీలు 1976 నుండి రాజ్యాంగబద్ధంగా పొందుపరిచి రిజర్వేషన్ల లబ్ధి పొందుతున్నట్లు పేర్కొన్నారు. ఈ తరుణంలో విభేదాలు సృష్టించే వార్తలకు నమ్మకం ఇవ్వరాదు అని బానోత్ కిషన్ నాయక్ హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించేందుకు బాధ్యత వహించాలని ఆయన చెప్పారు. సభలో టీఎస్ టి.టి.ఎఫ్, ఏఐబీఎస్ఎస్, టీజీబీఈఎఫ్, గిరిజన సంఘం, సేవాలాల్ సేన నాయకులు మరియు జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## లంబాడీలపై చేస్తున్న కుట్రలను మానుకోవాలి



**నెలకొండపల్లి, ఆగస్టు 31 మహా :** తెలంగాణలో ఎస్టీ జాబితా నుండి లంబాడి బంజారా, సుగాలి కులాలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ స్వయం బాబురావు,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు లు ఎస్టీ కులాలపై చేస్తున్న కుట్రలను మానుకోవాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి పాల్యా శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత లంబాడి, సుగాలి, బంజారా వర్గాలకు ఎస్టీ జాబితాలో కొనసాగించవలసిన అవసరం లేదని భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల రాజకీయ అవకాశవాదం కోసం పిటిషన్ వేశారని,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలు కూడా భారతదేశంలో అంతర్భాగ రాష్ట్రాలేనని కనీస అవగాహన లేని నాయకులు సోయం బాబురావు, తెల్లం వెంకటరావు అని విమర్శించారు.స్వాతంత్రం వచ్చినప్పటికీ నుంచి రాజ్యాంగం అమల వచ్చిన 1950లో నుంచి ఆదివాసులు ఎస్టీ జాబితాలో కొనసాగుతూ మరి ఆనాడు దాదాపు 20 సంవత్సరాల తర్వాత ఎస్టీ జాబితాలో చేర్చబడ్డారని, లంబాడీలు వల్ల హక్కులు కోల్పోతున్నామని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.

## రుక్మిణమ్మకు నివాళులర్పించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

**తల్లాడ, ఆగస్టు, 31 (మహా ):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇ స్నపల్లి రుక్మిణమ్మ (55)ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై ఆమె మృతదేహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుమారుడు ఇస్నపల్లి బాబురావును ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పేరసాని నరసింహారావు, ఇస్నపల్లి శ్రీనివాస్, గొడ్ల శ్రీనివాస్, గొడ్ల ప్రభాకర్, వెంకట రత్నం, మోషే తదితరులు ఉన్నారు.



08
FOLLOW: @ANNTELUGU
1-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## నూతనకల్లులో వినాయక విగ్రహం వద్ద మహా అన్నదాన కార్యక్రమం



**తల్లాడ, ఆగస్టు, 31, (మహా ):** తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద వరసిద్ధి వినాయక విగ్రహాన్ని గ్రామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం విగ్రహం వద్ద గ్రామ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగాదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, సరస్వతి దంపతులు హాజరయ్యారు. వారు గణపయ్యకు పూజలు నిర్వహించి అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో మహిళలందరూ హాజరై గణపయ్యకు పూజా కార్యక్రమాలు చేశారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలతో తులతూగాలని లంబోదరుడిని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు కళ్యాణపు కృష్ణయ్య, కళ్యాణపు వెంకటయ్య, నాయుడు శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, కళ్యాణపు పెద్ద సత్యం, చెరుకూరి గోపాలరావు, చేదే వెంకన్న, విలాసారపు రాములు, గుర్రం రామారావు, నాయుడు చిన్న అప్పారావు, మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నర్సాపురం లో అక్రమ మట్టి తోలకం

**జూలూరుపాడు, ఆగస్టు 31, (మహా):** మండల పరిధిలోని పడమట నర్సాపురంలో ఎలాంటి లేకుండా అక్రమార్కులు మట్టితోలకం యదేచ్చగా సాగిస్తున్నారు. గ్రామంలో మంజూరీ అయిన ఇందిరమ్మ ఇండ్లకు మట్టి తోలుకొనుటకు పర్మిషన్ తీసుకొచ్చామనే సాకుతో ఇందిరమ్మ లబ్ధిదారులను పక్కనపెట్టి గ్రామంలో మట్టి వ్యాపారం సాగిస్తున్నారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా సుమారు 15 ట్రాక్టర్లు, ఒక జెసిబి తో ప్రభుత్వ రెవిన్యూ పరిధిలోని గుట్ట నుండి ఆదివారం మధ్యాహ్నం తోలకాలు ప్రారంభించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ అక్రమార్కులు ప్రభుత్వ సెలవు దినాలనే వీరి పని దినాలుగా మలుసుకున్నారు. మట్టి అవసరాలు ఉన్న గ్రామస్తులను ఆసరాగా చేసుకొని ఒక్కో ట్రక్కు ఐదు వందల నుండి ఆరు వందల రూపాయలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. మరికొందరు ముందస్తుగా ఒక చోటికి డంపు చేసుకొని అవసరాలకు తగినట్లుగా అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడి కనుసన్న లోనే సాగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. బాహాటంగా ఇంత జరుగుతున్న సంబంధిత అధికార మండల యంత్రాంగం పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని గ్రామంలో ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. గత మూడు రోజుల క్రితమే తహసిల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన ట్రాక్టర్స్, జెసిబి యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి, అనుమతులు లేకుండా అక్రమ తోలకాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక తహసిల్దార్, ఎస్సై హెచ్చరించిన రోజుల వ్యవధిలోనే పట్టపగలే అక్రమానికి తెరలేపి అక్రమార్కులు అధికారులకు సవాళ్లు విసురుతున్నారు. ఇకనైనా అక్రమ తోలకాలను అరికట్టి, ప్రభుత్వ ఆస్తులను, పర్యావరణాన్ని కాపాడాలని సంబంధిత మండల అధికారులను ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని శరవాణిలో స్థానిక తహసీల్దార్ టీ శ్రీనివాస్, ఎస్సై బి రవి కి తెలియజేయగా, విషయం తమ దృష్టికి రాలేదని, వెంటనే సిబ్బందిని పంపించి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ఎంపీ వద్దిరాజుకు ఘన స్వాగతం

### వాషింగ్టన్‌లో మున్నూరుకాపుల మహాసభ

### గౌరవాధ్యక్షుడిగా పాల్గొననున్న రవిచంద్ర

**ఖమ్మం,మహా:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు అమెరికా భూమిపై ఆత్మీయ స్వాగతం లభించింది. వాషింగ్టన్ డల్లాస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మున్నూరుకాపు ప్రముఖులు, సంఘ ప్రతినిధులు భారీగా తరలి వచ్చి ఎంపీ రవిచంద్రకు ఘన సత్కారం అందించారు. గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో వాషింగ్టన్ సమీప లీస్‌బర్గ్‌లో జరుగుతున్న మహాసభకు ముఖ్య అతిథిగా ఎంపీ రవిచంద్ర హాజరయ్యేందుకు అమెరికా వెళ్లారు. ఆయన ఈ సంఘానికి గౌరవాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. శనివారం రాత్రి ఢిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన ఆయన, దుబాయ్ మీదుగా ఆదివారం ఉదయం (వాషింగ్టన్ కాలమానం



ప్రకారం) అమెరికాకు చేరుకున్నారు. విమానాశ్రయంలో పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి, "జై మున్నూరుకాపు – జై జై మున్నూరుకాపు", "జిందాబాద్ జిందాబాద్ రవిచంద్రన్న జిందాబాద్" అంటూ ఉత్సాహంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అమెరికాలో స్థిరపడ్డ మున్నూరుకాపులు, అలాగే మహాసభ కోసం భారతదేశం సహా పలు దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తరువాత ప్రధాన అతిథి వద్దిరాజు రవిచంద్రను ప్రత్యేక కాన్వాయ్‌లో ఘనంగా తీసుకెళ్లి హొటల్‌కు చేరవేశారు. వాషింగ్టన్ మహాసభలో రవిచంద్ర ముఖ్య ప్రసంగం చేయనుండగా, మున్నూరుకాపు ఐక్యత, అభివృద్ధి, అంతర్జాతీయ స్థాయిలో సంఘం బలపరచడం వంటి అంశాలపై చర్చించనున్నారు.

## విద్యార్థులకు నేటి నుంచి రాగి జావా

**ఖమ్మం, మహా:** పిల్లల భవిష్యత్తు బలపడాలంటే, చదువు మాత్రమే కాదు ఆరోగ్యకరమైన ఆహారం కూడా అందాలి. ఈ భావనతో తెలంగాణ ప్రభుత్వం రాగిజావ పంపిణీ పథకాన్ని ముందుకు తెచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల మంది విద్యార్థులకు అందించే ఈ పథకం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 80 వేల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. ప్రాథమిక పాఠశాలలో(1-5 తరగతులు) 43,024 మంది, ఉప ప్రాథమిక పాఠశాలలో (6-8 తరగతులు)20,809 మంది, ఉన్నత పాఠశాలల్లో (9-10 తరగతులు) 16,143 మంది విద్యార్థులు చొప్పున79,976 మంది విద్యార్థులు మెనూ అందుకోనున్నారు. సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ కార్యక్రమం, విద్యార్థులలో పోషకాహార లోపాన్ని తగ్గించడం, ఆరోగ్యాన్ని బలోపేతం చేయడం, విద్యపై ఏకాగ్రత పెంపొందించడం వంటి ప్రధాన లక్ష్యాలను సాధించబోతోందిలి.

## నిస్వార్థ సేవకు ఘన సన్మానం

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలోని ఐడీఓసీ కార్యాలయంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమాన్ని తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాసరెడ్డి, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులుతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## లక్ష్మీ వినాయక అగ్రీ మాల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**కారేపల్లి, మహా:** మండల పరిధిలోని దుబ్బ తండా గ్రామంలోని లక్ష్మి వినాయక అగ్రి మాల్ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు,లక్ష్మి వినాయక అగ్రిమాల్ నిర్వాహకులు వివిధ రకాల వంటకాలతో అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని మహా అన్నదాన ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆంగోత్ శ్రీను, లక్ష్మణ్, సురేష్, వినోద్, లాలి, పద్మ, అనూష, సరూప, భూక్య రమేష్, నీలా తదితరులు పాల్గొన్నారు



# స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం

**ఖమ్మం, మహా:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పటినుంచో వాయిదా పడుతూ వస్తున్నాయి. పాలకవర్గాల గడువు పూర్తయి ఏడాది దాటినా ఇప్పటివరకు గ్రామాల్లో ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరించబడలేదు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీలు, మండలాలు, జెడ్పీ స్థాయిల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. నిధుల కొరత, పాలనలో చిత్తశుద్ధి లోపం, అభివృద్ధి పనుల నిలకడ గ్రామీణ ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తించాయి. ఇక హైకోర్టు ఇచ్చిన తుది గడువు, రాష్ట్ర కేబినెట్ ఇచ్చిన గ్రీన్‌సిగ్నల్, ఎన్నికల సంఘం ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల ..ఈ మూడు పరిణామాలు కలిపి ఎన్నికల వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో 571 గ్రామపంచాయతీలు, 5,214 వార్డులు, 8 లక్షల 2 వేల 690 ఓటర్లు సిద్ధంగా ఉండటం, రాష్ట్ర ఎన్నికల సంఘం 10 వేల మంది సిబ్బందిని ఎంపిక చేయాలని కలెక్టర్లకు ఆదేశించడం ఎన్నికలు త్వరలో జరగనున్న సంకేతాలుగా మారాయిలి ఖమ్మం జిల్లా ఎన్నికల మ్యాప్ ఇప్పటికే స్పష్టమైంది. మొత్తం 571 గ్రామపంచాయతీలు, 5,214 వార్డులు, 8,02,690 మంది ఓటర్లు ఉన్నారు. వీరి కోసం 5,214 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇప్పటికే చర్యలు ప్రారంభించారు. అంతేకాకుండా సిబ్బంది



అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని 10 వేల మంది సిబ్బంది నియామకంపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఖమ్మం జిల్లాలో ఎన్నికల రంగం వేడెక్కుతోంది. అభ్యంత ౕరాల పరిశీలన అనంతరం వచ్చే నెల 2న ఓటర్ల తుది జాబితా విడుదల కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల పైగా గ్రామపంచాయతీలు, వేలాది మండలాలు, జెడ్పీటీసీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. 2019లో జరిగిన ఎన్నికల గడువు ముగిసినా ప్రత్యేకాధికారుల పాలన సాగుతూనే ఉంది. అభివృద్ధి పనులు ఆగిపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. గత కొన్నేళు ్లగా “నేడో రేపో ఎన్నికలు వస్తాయి” అనే ఊహాగానాలు వినిపించినా స్పష్టత రాలేదు. కులగణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం ఎన్నికల షెడ్యూల్‌ను వాయిదా వేసింది. తాజాగా హైకోర్టు స్పష్టమైన గడువు విధించడం, కేబినెట్ ఎన్నికలకు ఆమో దం తెలపడం ఎన్నికలు తప్పనిసరిగా జరగనున్న సంకేతాలు. సెప్టెంబర్ 30లోపు పాలకవర్గాలు ఏర్పాటవ్వాలని హైకోర్టు ఆదేశించడం ఎన్నికల సంఘంపై ఒత్తిడిని పెంచింది. ఈ గడువులోపే నోటిఫికేషన్ రావాల్సిందే. ఈసారి ఎన్నికల క్రమమే పెద్ద చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ ఎన్నికలే ముందా? లేక జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలే ముందా? అన్న సందేహం కొనసాగుతోంది.

## ప్రజల్లో ఉత్సుకత...

గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల జోరు మొదలైంది. పంచాయతీల్లో అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో ప్రజలు కొత్త నాయకత్వం రావాలని కోరుతున్నారు. మాజీ ప్రజాప్రతినిధులు మళ్లీ రంగప్రవేశానికి సిద్ధమవుతుండగా, కొత్త నాయకులు కూడా పోటీకి రంగంలోకి దిగుతున్నారు. ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్రస్థాయికి వ్యాపించిన స్థానిక ఎన్నికల ఉత్కంఠ రోజురోజుకీ పెరుగుతోంది. ఓటర్ల జాబితా తుది రూపం దాల్చిన వెంటనే ఎన్నికల సంఘం నోటిఫికేషన్ వెలువరించనుంది. మొదట ఏ ఎన్నికలు జరుగుతాయన్నది ఇంకా అనుమానంగానే ఉన్నా, ఎన్నికలు ఇక తప్పనిసరిగా జరగనున్నాయి. దీంతో ఖమ్మం జిల్లా మాత్రమే కాకుండా మొత్తం తెలంగాణలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా కసరత్తుల దిశగా దూసుకుపోతోంది.

## రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ...

రాష్ట్ర రాజకీయ వర్గాలు ఇప్పటికే వ్యూ హరచన మొదలుపెట్టాయి. అధికార కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు జరిపింది. ఆశావహులు తమ బలాన్ని అంచనా వేసుకుంటున్నారు. బీఆర్ ఎస్, బీజేపీ, ఎడమపక్షాలు కూడా శక్తిసాధనకు సిద్ధమవుతున్నాయి. ఖమ్మం జిల్లాలో గతంలో పంచాయతీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఆధిపత్యం చూపగా, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారనుంది.

## వినాయక నిమజ్జనంలో మహిళ మృతి

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం విషాదంలో మునిగింది. వినాయక నిమజ్జన ఉత్సవాలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగుతుండగా, గుండెపోటుతో ఒక మహిళ దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయింది. మణుగూరు పట్టణానికి చెందిన రాసనల్ల ప్రభావతి (45) అనే మహిళ భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనంలో పాల్గొంటుండగా అకస్మాత్తుగా గుండె బరువుగా అనిపించి కుప్పకూలింది. వెంటనే సహచరులు ఆమెను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే వైద్యులు ఆమెను మృతిగా ప్రకటించారు. ప్రభావతి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఆనందకరమైన వేడుక ఒక్కసారిగా కన్నీటి వాతావరణంగా మారిపోయింది. ప్రభావతి కుటుంబానికి సహాయం చేయాలని గ్రామస్థులు, బంధుమిత్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## భద్రాచలంలో గోదావరి ఉగ్రరూపం

**ఖమ్మం, మహా:** గోదావరి మళ్లీ ఉగ్రరూపం దాల్చింది. ఎగువప్రాంతాల నుంచి నిరంతరాయంగా ప్రవహిస్తున్న వరదనీరు భద్రాచలంలో నీటిమట్టాన్ని వేగంగా పెంచింది. ఆదివారం 48 అడుగుల మార్కును దాటడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. దీంతో భద్రాచల ఏజెన్సీ ప్రజల్లో ఆందోళన వాతావరణం నెలకొంది. పవిత్ర స్నాన ఘట్టాల ప్రాంతం పూర్తిగా వరద ముంపులో చిక్కుకుంది. మెట్లు, విద్యుత్ స్తంభాలు నీటమునిగిపోయాయి. కల్యాణకట్ట వరకు వరదనీరు చేరి ఆ ప్రాంతం జలమయం అయింది. గోదావరిలో పవిత్రస్నానాల కోసం వచ్చే భక్తులు నదిలోకి దిగరాదని అధికారులు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. తూరుబాక వద్ద ప్రధాన రహదారిపైకి వరద నీరు రావడంతో దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం మండలాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ నాలుగు మండలాలు పూర్తిగా బాహ్యప్రపంచంతో సంబంధాలు కోల్పోయాయి. మరోవైపు వీఆర్‌పురం, కూనవరం, చింతూరు మండలాలు జలదిగ్బంధంలో చిక్కుకొని సహాయక చర్యలకు ఎదురుచూస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు పర్యవేక్షణను కట్టుదిట్టం చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. వరద ప్రభావం మరింత పెరిగే అవకాశముందని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

## భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాలో పంటల నష్టం

**ఖమ్మం, మహా.:** ఖమ్మం జిల్లాలో కురిసిన అతివృష్టి రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగించింది. వరదలతో విస్తారంగా పొలాలు ముంపునకు గురవడంతో సాగుచేసిన పంటలు నాశనమైపోయాయి. అధికారులు ప్రాథమికంగా చేసిన అంచనాల ప్రకారం జిల్లాలో మొత్తం 3,644 ఎకరాల పంటలు దెబ్బతిన్నాయి. అందులో 2,893 ఎకరాల్లో పంటలు పూర్తిగా వాడిపోయినట్లు నిర్ధారణకు వచ్చింది. అంటే సుమారు 33 శాతం పంటలు ఒక్కసారిగా అతివృష్టి బారిన పడి రైతులకు చేదు అనుభవం మిగిల్చాయి. వరిపంట అత్యధికంగా నష్టపోయింది. 1,950 ఎకరాల్లో సాగుచేసిన వరి ముంపునకు గురై రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారు. అలాగే 330 ఎకరాల్లో పత్తి పంట దెబ్బతింది. మిరప పంట కూడా ఈ సారి వర్ష బీభత్సానికి తప్పించుకోలేకపోయింది. మొత్తం 613 ఎకరాల్లో సాగుచేసిన మిరప పూర్తిగా నష్టపోయినట్లు అధికారులు వెల్లడించారు. కుసుమంచి మండలంలో అతివృష్టి ప్రభావం అత్యంత తీవ్రంగా కనిపించింది. ఆ ప్రాంతంలోనే 1,875 ఎకరాల వరిపంట ముంపునకు గురైంది. అదేవిధంగా 320 ఎకరాల పత్తి, 160 ఎకరాల మిరప పంట రైతులకు పూర్తిగా నష్టమైంది. ఈ పరిస్థితుల్లో రైతులు కళ్లముందే కష్టపడి వేసిన పంటలు చెడిపోతుండటంతో తీవ్ర నిరాశ, వేదనలో మునిగిపోయారు. అప్పులు చేసి విత్తనాలు కొనుగోలు చేసి, ఎరువులు వేసి, కార్మికులను పెట్టి పంటలు సాగుచేసిన రైతులకు ఈ వరదలు మోకాళ్లకు తాకించాయి. ఇప్పుడు పంటల నష్టంతో పాటు అప్పులు ఎలా తీర్చాలో అనే ఆందోళన వారిని వెంటాడుతోంది. పంటలు కోతకు రాకముందే నీట మునగడంతో రైతులు తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో రైతులు ప్రభుత్వాన్ని ఆత్రంగా ఎదురుచూస్తున్నారు. పంటల నష్టానికి సరైన అంచనాలు వేసి, వెంటనే ఆర్థిక సాయం అందించాలంటూ వేడుకుంటున్నారు. వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలకు తక్షణమే సహాయ చర్యలు చేపట్టకపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత కుదేలవుతుందని రైతులు హెచ్చరిస్తున్నారు.

## కలుపు మందు నీటితో కలకలం... 15 మందికి అస్వస్థత

**ఖమ్మం, మహా:** భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండలం మైలు తండా గ్రామంలో ఆదివారం ఘోర నిర్లక్ష్యంతో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని కొందరు కుటుంబాలు కలుపు మందు కలిసిన నీటిని పొరపాటున తాగడంతో ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. దీంతో గ్రామం మొత్తం గందరగోళ వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళితే .. గ్రామంలోని 15 మంది కూలీలు ఒకే సమయానికి నీరు తాగిన తర్వాత తీవ్రమైన వాంతులు, తలనొప్పి, మలబద్ధకం వంటి లక్షణాలతో ఒక్కొక్కరుగా కుప్పకూలారు. వారిని వెంటనే స్థానికులు అప్రమత్తమై సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు తక్షణ చికిత్స ప్రారంభించి ప్రస్తుతం బాధితులు ప్రమాదం నుంచి బయటపడ్డారని సమాచారం. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, కూలీలు ఉన్న బండెలో కలుపు మందు కలిపిన నీటిని యజమానులు బయట ఉంచగా, దానిని తాగునీరు అనుకుని కూలీలు తాగడం వల్లే ఈ ఘటన జరిగిందని అనుమానం వ్యక్తమవుతోంది. ఈ నిర్లక్ష్యం కారణంగా గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు. సమాచారం తెలుసుకున్న వెంటనే వైద్యసిబ్బంది పెద్దఎత్తున గ్రామానికి చేరుకుని మరిన్ని కుటుంబాలు ప్రభావితం కాలేదా అని పరిశీలించారు. స్థానిక అధికారులు కూడా సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.